సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 347 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 01-03-2026

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.2,300 కోట్ల పెట్టుబడితో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు

ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా అభివర్ణించిన మంత్రి లోకేశ్

పరిశ్రమ ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు

దేశంలోనే ప్రముఖ ఔషధ తయారీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దే దిశగా అడుగులు

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడి

చౌధరీ అస్లాం భాయ్.. ధురంధర్-2 కోసం ఎదురుచూస్తున్నా: నారా లోకేశ్

సంజయ్ దత్ ట్వీట్‌కు స్పందించిన మంత్రి నారా లోకేశ్

ఏపీపై మీ విజన్, స్పష్టత అద్భుతమన్న సంజయ్ దత్

మీకు ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుందని నటుడి హామీ

ధురంధర్ 2 సినిమాను ప్రస్తావిస్తూ లోకేశ్ రిప్లయ్

### మాటలకే పరిమితం కాకుండా

## గ్రౌండింగ్‌కే మా ప్రాధాన్యత

**ఏపీలో పెట్టుబడులకు మూడు బలమైన కారణాలు**

**ఒక సంభాషణ నుంచి సాకారమైన ప్రాజెక్ట్**

**ఎకనామిక్ హబ్‌గా ఉత్తరాంధ్ర**

**20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం**

**రూ.2,300 కోట్ల పెట్టుబడి - 2,000 మందికి ఉపాధి**



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రముఖ ఫార్మా దిగ్గజం 'బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్' (బీజేహెచ్ఎల్) గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, పరిశ్ర మలు క్షేత్రస్థాయిలో ఏర్పాటయ్యేలా (గ్రౌండింగ్) తమ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడిదారులు తమ గమ్యస్థానంగా ఎంచుకోవడానికి ప్రధానంగా మూడు కారణాలు మిగతా 2లో

### చంద్రబాబు ప్రభుత్వ

## నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలు

ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంతకమే: జగన్

బాణాసంచా ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి

గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన

ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్



కాకినాడ జిల్లాలో జరిగిన బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ భారీ పేలుడు విషాదకరమని, తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు తాను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఇళ్లు ధ్వంసం కావడం అత్యంత విషాదకరమన్నారు. గాయపడిన వారందరికీ అత్యుత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు మిగతా 2లో

### వేట్లపాలెంలో భారీ పేలుడు.. 20 మంది మృతి, పులువురికి తీవ్ర గాయాలు



- కాకినాడ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.
- సామర్లకోట మండలంలోని వేట్లపాలెం పరిధిలో గోదావరి కాలువ సమీపంలో ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ బాణసంచా తయారీ యూనిట్‌లో శనివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఆకస్మికంగా భారీ పేలుడు సంభవించింది.
- ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

కాకినాడ జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. సామర్లకోట మండలంలోని మిగతా 2లో


### రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను

## ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుదాం

**రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌పై రేపు కడపలో కీలక సమావేశం**

రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నాయకులతో వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 2లో

### మానవత్వం ఉన్న ప్రభుత్వం మాది..

## ఖర్చుకు వెనుకాడేది లేదు

**చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం**

రాజమండ్రి కల్తీ పాల ఘటనలో అస్వస్థతకు గురైన వారిలో 15 మందికి వైద్యం కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

ప్రస్తుతం 11 మందికి వైద్యులు వెంటిలేటర్ పై డయాలసిస్ చికిత్స అందిస్తున్నారని మంత్రి తెలిపారు.



రాజమండ్రి కల్తీ పాల ఘటనలో అస్వస్థతకు గురైన వారిలో 15 మందికి వైద్యం కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మిగతా 2లో

### ఆవిష్కరణల స్ఫూర్తికి నీరాజనం



- 14 ఏళ్ల పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం
- రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- 21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ

న్యూఢిల్లీ: భారత గడ్డపై విజ్ఞాన శాస్త్ర వైభవాన్ని చాటిచెప్పిన మహోన్నత ఘట్టం 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణకు గుర్తుగా శనివారం దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా మిగతా 2లో


### "ఆప్"ను అంతం చేసేందుకు స్వతంత్ర భారతంలో జరిగిన అతిపెద్ద రాజకీయ కుట్ర ఇది



ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీ, అమిత్ షాల మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ మిగతా 2లో

### 'యుద్ధాన్ని మీరు మొదలుపెట్టారు.. మేం ముగిస్తాం'



తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది.

ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతామని ఇరాన్ స్పష్టం చేసింది.

తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది. ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, మిగతా 2లో

### బొత్స అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డాను



- బొత్స త్వరగా కోలుకోవాలన్న పవన్ కల్యాణ్
- ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థన
- ఓ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం
- వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు వార్తలు రావడం తెలిసిందే.

వైసీపీ మాజీ మంత్రి, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స మిగతా 2లో

### ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే

## జీవితాంతం రక్షణ

ప్రతీ బాలికకు HPV వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

శనివారం విజయనగరం జిల్లా చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

HPV వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్ తో కలిసి ప్రారంభించారు.

వ్యాక్సిన్ వేయించుకునేందుకు వచ్చిన బాలికలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకున్నారు.

సీహెచ్ సీ చాలా శుభ్రంగా ఉంచారని సిబ్బందిని అభినందించారు.

గర్భాశయ క్యాన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు.

ఒకసారి వ్యాక్సిన్ వేయించుకుంటే.. గర్భాశయ క్యాన్సర్ నుంచి జీవితాంతం రక్షణ లభిస్తుందని తెలిపారు.


**వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లపై సీఎం చంద్రబాబు విచారం**

**మంత్రులను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లాలి**

**ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని కూడా నియమించాలి**


**క్యాన్సర్ రాకుండా రక్షణ కోసం ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నాం**

ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. పెద్ద సంఖ్యలో బాణాసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రతీ బాలికకు HPV వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. శనివారం విజయనగరం జిల్లా చీపురుపల్లి మిగతా 2లో


### రెడ్‌బుక్ పేరుతో ఏపీని సర్వ నాశనం చేస్తున్నారు



- ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు మంచివి కాదు
- రెడ్‌బుక్ పాలన పేరుతో అరాచకం
- "నన్ను 100 సార్లు జైలుకు పంపినా.. నాపై 1000 కేసులు పెట్టినా.. మా ఇంటి కుక్క కూడా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడదు" అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు.

"నన్ను 100 సార్లు జైలుకు పంపినా.. నాపై 1000 కేసులు పెట్టినా.. మా ఇంటి కుక్క కూడా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడదు" అని మాజీ మంత్రి, మిగతా 2లో

# 14 15 16 వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ







**డోన్ టౌన్, ఫిబ్రవరి 28,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణం నందు 14,15,16 వార్డుల నందు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ డోన్ పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ మాజీ కౌన్సిలర్ దస్తగిరి గారు మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎంబాయ్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, జనవరి 28,(సీమ కిరణం న్యూస్):** ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో 28వ తేదీ పింఛన్ రాష్ట్ర ప్రభుత్వం మీ ఇంటికి తీసుకువచ్చిందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం నాడు బేతంచెర్ల మండలంలోని ఎం బాయ్ గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛని కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పథకం అనేది చాలా అవసరముగా నిలిచింది ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పైసల్ రెహ్మాన్, టిడిపి నాయకులు ఎల్ల నాగయ్య మరి కొంతమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీలో చేరిన 16వ వార్డ్ మెంబర్ పశల సిద్ధ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


16వ వార్డ్ మెంబర్ పశుల సిద్ధ



**వెల్దుర్తి, ఫిబ్రవరి 28, (సీమకిరణం న్యూస్ ) :** వెల్దుర్తిలో బొమ్మన శివశంకర్ రెడ్డి కార్యాలయంలో వైసిపి పార్టీకి చెందిన 16వ వార్డ్ మెంబర్ పశుల సిద్ధ వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి పశుల సిద్ధను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రామల్లకోట మాజీ సర్పంచులు రామకృష్ణ ఆచారి రామస్వామి మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బలరాం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు ప్రజలకు మరింత చేరువవుతుందని తెలిపారు. పశుల సిద్ధ చేరికతో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశుల సిద్ధ మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలి

ఎస్సై అనిల్ కుమార్



**ప్యాపిలి ఫిబ్రవరి 28 (సీమ కిరణం న్యూస్) :** రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలని ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్యాపిలి మండలంలోని జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిగురు మాన్ సర్కిల్ నందు ఎస్సై అనిల్ కుమార్ శనివారం వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై అనీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగం గా, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతా యని వివరించారు.

# శాస్త్రవేత్తలుగా విద్యార్థులు తయారు కావాలి



గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్. శంకర్ శర్మ





**కర్నూలు వైద్యం, ఫిబ్రవరి 28, (సీమకిరణం న్యూస్) :** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కర్నూలు బాష్యం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్. శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఏర్పాటు చేసిన పదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. మనవ శరీరానికి సంబంధించిన అవయవాల విశిష్టతను విద్యార్థులు ఎగ్జిబిషన్ లో తెలియజేయడం గొప్ప విషయం అన్నారు. మెడికల్ కళాశాల తరహాలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారని డాక్టర్. శంకర్ శర్మ విద్యార్థులను అభినందించారు దీనితో పాటు టెక్నాలజీకి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారన్నారు. సీవీ. రామన్ ఫిబ్రవరి 28న కాంతి పరిక్షేపణ (సీవీ రామన్ ఎఫెక్ట్) సిద్ధాంతాన్ని చాటిచెప్పారని దీంతో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఈసందర్భంగా సీవీ. రామన్ గొప్ప తనాన్ని డాక్టర్. శంకర్ శర్మ కొనియాడారు. నోబెల్ బహుమతి సాధించిన మొదటి వ్యక్తి గా సీవీ రామన్ చరిత్రలో నిలిచారన్నారు. సమాజంలోని అన్నిటినీ తెలుసుకోవడమే సైన్స్ అని డాక్టర్. శంకర్ శర్మ వివరించారు.ఎందరో శాస్త్రవేత్తలు ఎన్నో రకాల వాక్సిన్ లను కనుగోన్నారన్నారు. టెక్నాలజీ రంగంలో సైతం ఎంతో అభివృద్ధి సాధించామని అయితే టెక్నాలజీని మంచికి మాత్రమే ఉపయోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు.



ఈకార్యక్రమంలో బాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, హెడ్మాస్టర్ బిందు మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డోన్ కొత్త బస్టాండ్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల









డోన్ టౌన్, ఫిబ్రవరి 28,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌ను ఈ రోజు శనివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, వాహనాల రాకపోకలు మరియు ఇతర మౌలిక వసతులను ఎమ్మెల్యే పరిశీలించారు ఈ సందర్భంగా బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత,క్యాంటీన్‌లో ప్రయాణికులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు నిరంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలు, ప్రయాణికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలోమరణించిన మృతదేహాలు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల








**డోన్ టౌన్, ఫిబ్రవరి 28,(సీమ కిరణం న్యూస్):** నిన్న డోన్ జాతీయ రహదారిపై జగదుర్తి సమీపంలో జరిగిన ఘోర కారు ప్రమాదం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ప్రమాదంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కుమారుడు, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై స్పందించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలకు నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారిదుఃఖంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# శాస్త్రీయ ఆలోచన లే దేశాభివృద్ధికి మూలం





**ప్యాపిలి ఫిబ్రవరి 28 (సీమ కిరణం న్యూస్) :** జన విజ్ఞాన వేదిక మరియు జిల్లా పరిషత్ హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలో జాతీఎయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో ముందుగా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి మాణిక్యం శెట్టి మరియు రాష్ట్ర నాయకులు వి. బాల బయన్న మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వెళ్ళినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మూఢనమ్మకాలను విడనాడి జీవితాలను అభివృద్ధి బాటలో పయనించేటట్టు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సివి రామన్ లాంటి శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే దేశము పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు జి రామమూర్తి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన స్కిట్స్ శాస్త్రీయ నృత్యాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర నాయకులు బాల బయన్న చేసిన మ్యాజిక్ షోలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. 6 మంది ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయులను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించి మెమొంటోళ్ళతో బహూకరించారు. ఆ తరువాత సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పిల్లలు చేసిన కృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞమూర్తి, అబ్దుల్ లతీఫ్ మరియు ఉపాధ్యాయులు చంద్రమౌళి, శ్రీనివాసులు,నాగవేణి,శేఖర్,రాజశేఖర్,జానకమ్మ ,దివాకర్,గోపాల్,సర్వోత్తమ రెడ్డి, మనోహర్,మల్లేష్,కంబగిరి రాముడు,విజయ్ చార్లెస్,సరస్వతి,రుక్సాన ఖాతున్,సుజాత,షర్మిల తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## అమకతాడు టోల్ ప్లాజా వద్ద నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు ఇన్నోవాలకు రూ.62,300 జరిమానా




**డోన్ టౌన్ , ఫిబ్రవరి 28,(సీమ కిరణం న్యూస్) :** డోన్ ఆర్టీవో పరిధిలో శనివారం నిర్వహించిన సాధారణ తనిఖీల్లో అమకతాడు టోల్ ప్లాజా వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒక ఇన్నోవా వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయాడు.అనంతరం అదే సంస్థకు చెందిన మరొక ఇన్నోవా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, ఆ వాహనానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రహదారి పన్ను మరియు చెల్లుబాటు అయ్యే పర్మిట్ లేవని గుర్తించారు. దీంతో సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానా విధించారు.తదుపరి మరి రెండు ఇన్నోవా వాహనాలను ఆపేందుకు ప్రయత్నించగా, అవి కూడా ఆగకుండా వెళ్లిపోయాయి. అధికారులు వెంటనే ఆ వాహనాలను గుర్తించి పట్టుకుని చర్యలు చేపట్టారు. మొత్తం నాలుగు వాహనాలకు (ఖూ04ూఖీ0417, ఖూ04ూజు1179, ఖూ04ూఖీ0416, ఖూ04ూఖీ0237) కలిపి రూ. 62,300 జరిమానా విధించి, డోన్ ఆర్టీవో కార్యాలయానికి తరలించారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు సరైన పర్మిట్ లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచరిస్తే, ప్రమాదం సంభవించిన సందర్భంలో బీమా (ఇన్సూరెన్స్) వర్తించకపోవచ్చని అధికారులు హెచ్చరించారు. కాబట్టి వాహన యజమానులు, డ్రైవర్లు రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డోన్ ఎంవిఐ క్రాంతి కుమార్ సూచించారు.

## దర్జీలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండాలి

టైలర్స్ యూనియన్ నాయకులు నవీన్, తిమ్మప్ప, రసూల్ భాష


పింఛన్, చేదోడు పునరుద్ధరణ, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వానికి కీలక డిమాండ్లు

వెల్దుర్తిలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 28, (సీమకిరణం న్యూస్):** దర్జీలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వెల్దుర్తి మండలంలోని టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండాలని వెల్దుర్తి టైలర్స్ యూనియన్ నాయకులు నవీన్, తిమ్మప్ప, రసూల్ భాష అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని టైలర్స్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రపంచ టైలర్స్‌డే వేడుకలను నిర్వహించారు. వెల్దుర్తి టైలర్స్ అందరూ కలిసి కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో టైలర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు కీలక డిమాండ్లు చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నవీన్, తిమ్మప్ప, రసూల్ మియా, ఉస్మాన్ భాష మాట్లాడుతూ టైలర్ల జీవన పరిస్థితి రోజు రోజుకు దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలు, పనుల కొరత, ఆధునిక యంత్రాల పోటీ కారణంగా సంప్రదాయ టైలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం టైలర్ వృత్తిని గుర్తించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. 40 సంవత్సరాలు దాటిన టైలర్లకు ప్రత్యేక పింఛన్ మంజూరు చేయాలని, గత ప్రభుత్వంలో అమలు చేసిన చేధోడు పథకాన్ని తిరిగి పునరుద్ధరించి రూ.20,000 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ సరఫరా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో టైలర్లకు ప్రభుత్వ మద్దతు అత్యవసరమని, లేనిపక్షంలో అనేక కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతాయని యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ నాయకులు మహమ్మద్, షఫీ, రాజు, బజార్, భాష తదితరులు పాల్గొన్నారు.

## గాలి కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారా..? గాలిని శుభ్రం చేసే ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోండి..!



ప్రపంచం రోజు రోజుకీ అన్ని రంగాల్లోనూ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో మరో వైపు అంతే వేగంగా కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అన్ని దేశాలను కాలష్య సమస్య ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా గాలి కాలుష్యం రోజు రోజుకీ తీవ్ర రూపం దాలుస్తోంది. దీంతో కాలుష్యభరితమైన గాలిని పీలుస్తున్న ప్రజలు అనేక రకాల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. ఒకప్పుడు కేవలం నగరాల్లో మాత్రమే ఉండే కాలుష్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. దీని వల్ల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కాలుష్యం లేని స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం కష్టంగా మారింది. అయితే గాలి కాలుష్యాన్ని అరికట్టాలంటే అందుకు మొక్కలను పెంచడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలోనే కొన్ని రకాల మొక్కలను ఇంట్లో పెంచడం వల్ల గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు. గాలి శుభ్రంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.

**బోస్టన్ ఫెర్న్, స్పైడర్ ప్లాంట్..**

బోస్టన్ ఫెర్న్ అనేక మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది గాలిలో ఉండే ఫార్మాల్డిహైడ్ వంటి కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రం చేస్తుంది.

# ఉపన్యాస తోరణం సమాజ దర్పణం




దేవులపల్లి రామానుజరావు ఓ విలక్షణ సాహితీ స్రష్ట. అనేక ఉన్నత పదవులను అలంకరించినా భేషజాలు లేని నిరాడంబర వ్యక్తిత్వం. సారస్వత పరిషత్తును శ్వాసగా చేసుకొని జీవించిన సారస్వత మూర్తి. రామానుజరావు అనేక పుస్తకాలు రాశారు. వాటిలో 'పచ్చ తోరణం', 'నవనీతము', 'నా సాహిత్యోపన్యాసాలు', 'ఉపన్యాస తోరణం' పేరెన్నిక గన్నవి. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామానుజరావు మంచి వక్త గూడా.1979, 80, 81 సంవత్సరాలలో కొన్ని సాహిత్య సభల్లోనూ, ఆకాశవాణిలోనూ వివిధ సంస్థల తరఫున బొంబాయి, నెల్లూరు, విశాఖపట్టణం, కరీంనగర్, హైదరాబాద్ మున్నగు పట్టణాలలో వారు చేసిన ప్రసంగాల సమాహారమే 'ఉపన్యాస తోరణం' అనే పుస్తకం. ఈ పుస్తకంలో 'భారత స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన, 'స్వర్గీయ చలం', 'నేను గుర్తించిన తిక్కన', 'నేను దర్శించిన పోతన', 'తెలుగులో తొలి సమాజ కవులు', 'అఖిల భారత తెలుగు రచయితల (ఏడవ) మహాసభలు', 'తెలుగులో వెలువడిన స్వీయ చరిత్రలు', 'ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమము-కొన్ని జ్ఞాపకాలు' అనే ప్రసంగ పాఠాలు పొందుపరచబడి ఉన్నాయి. తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేసిన తెలుగు పత్రికలకు, పత్రికా రచనకు వందేండ్ల పైబడిన చరిత్ర ఉంది. సమాజ, దేశ పురోగతిలో అవి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన గూర్చి బొంబాయిలో స్వర్గీయ దేశోద్ధారక, కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక సభలో 'తెలుగు పత్రికా రచన- దాని వికాసము' అనే అంశంపై మాట్లాడుతూ, తెలుగుదేశాన్ని మేలుకొల్పిన మహనీయులలో వీరేశలింగం ప్రక్కన నిలిచే వ్యక్తి నాగేశ్వరరావు అంటారు రామానుజరావు. సంపాదించినదంతా ప్రజోపయోగ కార్యక్రమాలకు వెచ్చించి, గాంధీ చేత 'విశ్వదాత' అని పేరొందినవాడు. తెలుగు భాషా సంస్కృతులకు ఆ రోజులలో వెన్నెముకగా ఉండి, భాషా సేవ చేసిన మహనీయుడు. అయితే, దేశంలోని అన్ని భాషల్లో వలె తెలుగులో కూడా పత్రికలను స్థాపించి నిర్వహించిన ఘనత క్రైస్తవ మిషనరీలదేనంటారు రామానుజరావు. అందుకేనేమో తెలుగులో అచ్చయిన మొట్టమొదటి పుస్తకం 'బైబిల్'. అయితే పత్రికల ద్వారా ఉత్తేజితులై ప్రజలలో జాతీయ భావాలు, స్వాతంత్ర్య కాంక్షలూ వ్యాప్తి చెందుతాయన్న భయంతో వలస ప్రభుత్వం పత్రికలను నిరుత్సాహపరిచి నీరుగార్చిందంటారు రామానుజరావు. 1902లో క్రిష్ణా డిస్ట్రిక్ట్ అసోసియేషన్ పక్షాన మచిలీపట్నంలో ప్రారంభమైన 'కృష్ణా' పత్రికతో తెలుగు పత్రికారంగంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయం ప్రారంభమైంది. దాసు నారాయణరావు అనే మిత్రునితో కలిసి న్యాయవాది అయిన దేశభక్త కొండా వెంకటప్పయ్య ఈ పత్రిక సంపాదకులు. ఈ పత్రిక వందేమాతరం ఉద్యమాన్ని బలపర్చడమే కాకుండా, రైతుల హక్కుల కోసం పోరాడటం, ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడం వంటి చర్యలతో ప్రజాభిమానం చూరగొన్నది. తదనంతరం గొప్ప విద్వాంసుడు, సాహిత్య విమర్శకుడు కళోపాసకుడు అయిన ముట్నూరు కృష్ణారావు సంపాదకత్వంలో ఈ పత్రిక వెలువరించిన స్వాతంత్ర్య భావాలు ప్రజలను ఉత్తేజపరిచినవంటారు. ఎందరో దేశ నాయకులను సృజిస్తూ వెలువడిన ఈ పత్రిక అనతికాలంలోనే యువకులకు, రచయితలకు, కళోపాసకులకు నూతనోత్సాహాన్నిచ్చింది. ఇకపోతే, నిజాం నిరంకుశ పదఘట్టనల కింద నలిగిపోతున్న తెలంగాణ ప్రాంతంలో 1920లో రెండు పత్రికలు వెలువడ్డాయి. ఒకటి వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామం నుంచి వెలువడిన 'తెనుగు' పత్రిక, రెండవది నల్లగొండ నుంచి వెలువడిన 'నీలగిరి' పత్రిక. 'తెనుగు' పత్రిక సంపాదకులు ఒద్దిరాజు సీతారామ చంద్రరావు, ఒద్దిరాజు రాఘవ రంగారావు సోదరులు. వీరిద్దరూ తమ బహుముఖ ప్రతిభతో, సంస్కృతాంధ్ర భాషలలోనే గాక, ఉర్దూ, ఇంగ్లీష్, పార్సీ భాషలలో ఆరితేరి ఇంకా ఆయుర్వేద, యునాని వైద్యంలోనూ, సాంకేతిక పరిజ్ఞానంలోనూ తమ ప్రావీణ్యం కనబరిచిన ప్రజ్ఞావంతులం. ఎన్నో ఒడిదుదుకులనెదుర్కొని, జాతీయ భావాలతో, సాహిత్యాభిలాషతో, స్వతంత్ర కాంక్షతో, దేశభక్తితో వీరు వెలువరించిన 'తెనుగు' పత్రికకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందంటారు. 'నీలగిరి' పత్రికకు షబ్నవీస్ నరసింహారావు సంపాదకులు. తెలంగాణను జాగృతం చేయడానికి వెలువడిన మొట్టమొదటి పత్రికలు ఈ రెండు కాగా, తదుపరి హైదరాబాద్ నుంచి సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ' పత్రిక విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఆ తర్వాత తెలంగాణలో సుజాత, దీనబంధు, దక్కన్ కేసరి, తెలుగు తల్లి, విభూతి, దివ్యవాణి, తరుణ వంటి అనేక పత్రికలు వెలువడ్డాయని చెప్తూ, 'తెలుగుతల్లి' పత్రికకు రాచమళ్ళ సరస్వతీదేవి అనే విదుషీమణి, దేశభక్తురాలు సంపాదకులుగా పనిచేశారని చెప్పినప్పుడు అప్పటి సామాజిక స్థితిలో స్త్రీలు కూడా ఈ పవిత్ర యజ్ఞంలో పాలు పంచుకున్నారని తెలిసి మనసు గర్వంతో ఉప్పొంగుతుంది. ఇంకా 'భాగ్యనగర్' అనే వారపత్రిక, 'తెలంగాణ', 'మీజాన్' అనే దినపత్రికలు మాత్రమే గాక, 'శోభ' అనే సాహిత్య మాసపత్రిక తెలంగాణ ప్రాంత విద్య, వైజ్ఞానిక భాషా వికాసానికి తమ వంతు పాత్ర పోషించాయని రామానుజరావు మాటల ద్వారా తెలుస్తున్నది. చలం మరణించిన సందర్భంలో ఆకాశవాణి హైదరాబాద్ నుంచి చేసిన ప్రసంగంలో, చలం గురించి రామానుజరావు మాట్లాడిన మాటలు చలాన్ని ఓ గొప్ప సాహితీవేత్తగా చూపడమే కాక చలం ఆదర్శ, విప్లవ, ఆలోచనా పంథాను సమర్థించడం ఇక్కడ గమనార్హం. ముఖ్యంగా, స్త్రీ పక్షపాతి అయిన చలం 'మానవ సమాజంలో స్త్రీలు భాగమే అంటూ, స్త్రీకి మనసుందిబీ స్త్రీకి మేధ ఉందిబీ స్త్రీకి కోరికలున్నాయి, వాటిని పురుష సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంద'ం టూ తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన చలంను గూర్చి సానుకూల దృక్పథంతో మాట్లాడిన రామానుజరావు మానవీయ కోణం ఈ ప్రసంగంలో సుస్పష్టం. అందుకే చలం సాహిత్యంలో రస సృష్టితో పాటు తాత్వికమైన హేతువాద దృష్టి గోచరిస్తుందని చలం సాహిత్య స్వరూపాన్ని పేర్కొన్న విమర్శకులతో ఏకీభవిస్తారు రామానుజరావు. నెల్లూరులో తిక్కన తిరునాళ్లలో పాల్గొన్నప్పుడు 'నేను గుర్తించిన తిక్కన' అన్న అంశంపై ప్రసంగిస్తూ తిక్కన తమ స్వస్థలం వరంగల్‌కు వచ్చిన సందర్భాన్ని స్మరించుకుంటూ చాలా సంవత్సరాల క్రితం తాను కవిత్వం రాసే రోజుల్లో రాసుకున్న మాటలను..

**'తిక్కనా మాత్యుండు తెలుగు దేశపు రాజు**
**కలసి మాటాడిన కొలువిదేమో'**
**'అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెరజాణ**
**పఠియించెనిచటనే భారతంబు'**

అని ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తుచేసుకుంటారు రామానుజరావు. నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన మనుమసిద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్న తిక్కన సోమయాజి ఆయనకు ఆంతరంగికుడు, ఆప్తుడు కూడా. తిక్కన తన 'నిర్వచనోత్తర రామాయణం'ను మనుమసిద్ధికి అంకితమిచ్చాడు. అప్పటికే కాకతీయ రాజులు దాదాపుగా తెలుగు దేశాన్నంతా తమ అధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యంగా, కాకతీయ ప్రభువు గణపతి దేవుని పరిపాలన తెలుగు వారిలో జాతీయాభిమానాన్ని పాదుకొల్పింది. ఆయన రాజధాని 'ఏకశిలా నగరం'గా ప్రసిద్ధి పొందింది. ఈ పరిస్థితులలో తిక్కన బయ్యనలు దండయాత్ర గావించి తిరిగి మనుమసిద్ధికి పట్టంగట్టారు. మనుమసిద్ధి రాజ్యాన్ని తిరిగి అతనికి ఇప్పించడానికి సహాయం అర్థిస్తూ తిక్కన సోమయాజి గణపతిదేవుని వద్దకు ఓరుగల్లు వచ్చాడట. ఓరుగల్లులో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించినట్టు 'సిద్ధేశ్వర చరిత్ర' ద్వారా తెలుస్తుంది. తన జ్ఞాన సంపదతో, వాగ్ధాటితో ఓరుగల్లులో బౌద్ధ పండితులతో చర్చలు గావించి వారిని ఓడించి గణపతి దేవుని ప్రశంసలు పొంది ఆయన సహాయంతో తిరిగి నెల్లూరుకు వచ్చి మనుమసిద్ధిని పట్టాభిషిక్తుని గావిస్తాడట తిక్కన సోమయాజి. ఇదిలా ఉంటే, వేంగీ దేశమును పాలించిన రాజ రాజనరేంద్రుని ఆస్థాన కవి నన్నయ, రాజు ప్రేరణ చేత భారత రచన ప్రారంభించాడు. అయితే సుమారు రెండున్నర పర్వాలు రాసి ఆయన మరణించాడు. తర్వాత ఈ భారతాన్ని రచించడానికి ఎవ్వరూ ముందుకురాలేదు. ఈ బాధ్యతను తిక్కనా మాత్యుడు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసి సారస్వత ప్రపంచంలో కవిరాజుగా నిలిచాడని రామానుజరావు వివరిస్తారు. ఇంతటి మహత్తర కార్యాన్ని నిర్వహించిన తిక్కన తనను గూర్చి ఎంత వినయపూర్వకంగా చెప్పుకున్నప్పటికీ ఆనాటి సమాజంలో ఆయనకు

# అతడు ఉరిని జయించాడు




తెలంగాణ పోరాటాల గడ్డ. నాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ఆ తర్వాత భూస్వాములపై జరిగిన శ్రామిక, రైతు పోరాటాలు చరిత్రలో నిలిచాయి. స్వతంత్ర భారతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అందరూ చూశారు. ఈ పోరాటాల సమయంలో తెలుగు సాహిత్యం, ముఖ్యంగా తెలంగాణ సాహిత్యం తన ప్రత్యేక పాత్రను పోషించింది. దీన్ని ఎవరూ తిరస్కరించలేరు. స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన పోరా టం ఎవరూ మరిచిపోలేరు. ఈ పోరాటాలన్నింటికీ సాహిత్యమే నేపథ్యంలా నిలిచింది. అలాంటి తెలంగాణ గడ్డ మీద ఓ దళిత బహుజనుడి పోరాట గాథ ముందుగా హిందీలో 'ఫాన్సీ' (ఒక బహుజనుడి ఆత్మకథ-1918)గా వచ్చింది. తర్వాత డాక్టర్ కారం శంకర్ చేసిన తెలుగు అనువాదం 'ఉరికంబం నీడలో' కొద్దిరోజుల కిందట ఆవిష్కరించబడింది. ఈ పుస్తకం చాకలి కులానికి చెందిన కె.రాజన్న ఆత్మకథ. ఆదిలాబాద్ జిల్లాలోని ఒక కుగ్రామంలో భూస్వాములు దమనకాండ సాగించడం, మహిళలపై అత్యాచారాలు ఆయన జీవితానికి నేపథ్యంగా ఉన్నాయి. దౌర్జన్యాన్ని సహించలేని రాజ న్న తప్పనిసరి పరిస్థితుల్లో కత్తి పట్టాల్సి వచ్చింది. ఆత్మరక్షణ ప్రయత్నంలో ఒక ప్రాణం బలైంది. తర్వాత కోర్టులు, ఉరికంబాలు, యావజ్జీవితాలూ, క్షమాభిక్షతో విడుదల కావడాలూ ఇదీ క్రమానుగతమైన ఘటనల పరంపర. రాజన్న జీవితం నిప్పుల కొలిమిలో కాకలు దీరింది. చాకిరేవుకు వెళ్తున్న సమయంలో తన భార్యతో భూస్వామి అసభ్యంగా ప్రవర్తిస్తాడు. విషయం తెలుసుకున్న రాజన్న దొరను నిలదీస్తాడు. ఇది దొరకు కోపం తెప్పిస్తుంది. రాజన్నపై దాడి చేయాలని నిర్ణయించుకుంటాడు. దొర రాజన్నపై దాడి చేస్తాడు. కానీ, ఆ దాడిలో రాజన్నకు బదులు దొర చనిపోతాడు. ఊరి ప్రజలంతా మొదట రాజన్న చనిపోయాడనుకుంటారు. అంతేకాదు, మొదట ఆ శవంపై పడి రాజన్న భార్య ఏడుస్తుంది కూడా. దీపం వెలుతురులో చూస్తే చచ్చిపడి ఉన్నది దొర అని తెలుస్తుంది. ఆ తర్వాత పోలీసులు, న్యాయస్థానాలూ, జైళ్లూ రాజన్నను చుట్టుముట్టాయి. 'ఇతడు ఒక ప్రమాదకరమైన వ్యక్తి. ఇతడు జీవించి ఉండటం ఈ సమాజానికి సురక్షితం కాదు. అందువల్ల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 ప్రకారం ఇతడిని చనిపోయేంతవరకు ఉరితీయాలి' (పేజీ 31) అని జడ్జి తీర్పు చెప్పాడు. ముషీరాబాద్ జైల్లో ఉన్నప్పుడు రాజన్న తండ్రి కొడుకుని ఉరి తీశారనుకొని గుండు గీసుకొని పిండ ప్రదానం చేశాడు. ఉరి తీయటానికి ముందే పెళ్లి చేసుకుంటానని భార్య అంటే రాజన్న ఒప్పుకొన్నాడు. దాంతో ఆమె వేరే పెళ్లి చేసుకుంది. రాజన్న ఉరిశిక్షను హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షగా మార్చింది. ముషీరాబాద్ నుంచి రాజన్న చంచల్‌గూడ జైలుకు మారాడు. అక్కడే చదువు మీద ధ్యాస పెట్టాడు. అంతకుముందు 6వ తరగతి వరకు చదువుకున్న రాజన్న జైల్లో విద్యాభ్యాసం కొనసాగించాడు. 1990లో ఎన్టీఆర్ ప్రభుత్వం రాజన్నకు క్షమాభిక్ష ప్రసాదించింది. విడుదలైన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి ఓ ప్రముఖ హిందీ పత్రికలో చేరాడు. మళ్లీ పెండ్లి చేసుకున్నాడు. పిల్లలను చదివించాడు. పెంచి పెద్ద చేశాడు. ఇప్పటికీ రచనా వ్యాసంగం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇదీ క్లుప్తంగా రాజన్న జీవితం. దీన్ని తనకు బాగా అలవాటైన హిందీలో 'ఫాన్సీ' పేరుతో రాశాడు. రాజన్న జీవితం ఆద్యంతం స్ఫూర్తిమంతమైన పోరాటాల మయం. 144 పేజీల పుస్తకంలో 16 ఫొటోలున్నాయి. దీన్ని ఎమెస్కో వారు ప్రచురించారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, నిఖిలేశ్వర్, అల్లం రాజయ్య, యాటకర్ల మల్లేశ్, అనువాదకులు కారం శంకర్ ముందుమాటలు, పుస్తక రచయిత సందేశాలు అందరినీ ఆలోచింపజేస్తాయి. ఒక్క మాటల్లో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ చదవాలసిన పుస్తకం.

# మీ చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేసే నెయ్యి.. ఎలా ఉపయోగించాలంటే..?



నెయ్యిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని నేరుగా తింటారు లేదా వంటల్లో వేస్తారు. నెయ్యిని కలిపి అన్నంతోపాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది. ఉత్తరాది వారు నెయ్యిని చపాతీలపై రాసి కూడా తింటారు. నెయ్యితో చాలా మంది ఎక్కువగా తీపి వంటకాలను చేస్తుంటారు. అవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే ఆయుర్వేద ప్రకారం నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి వ్యాధులు రాకుండా చూస్తాయి. శరీరాన్ని సంరక్షిస్తాయి. అయితే ఆరోగ్యపరంగానే కాక సౌందర్య పరంగా కూడా నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. నెయ్యిని పలు విధాలుగా ఉపయోగించడం వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది.

**నల్లని వలయాలకు..**

కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తొలగించేందుకు గాను నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు ఏం చేయాలంటే కొద్దిగా నెయ్యిని తీసుకుని రాత్రి పూట నిద్రించే ముందు నల్లని వలయాలపై నెమ్మదిగా రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. అయితే రాత్రి పూట వద్దనుకునేవారు ఉదయం కూడా రాయవచ్చు. రాసిన తరువాత 2 నుంచి 3 గంటలపాటు వేచి ఉండాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. చలికాలంలో పెదవులు సహజంగానే పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. అలాంటి వారు రాత్రి పూట పెదవులకు కొద్దిగా నెయ్యి రాస్తే మేలు జరుగుతుంది. రాత్రి పూట పెదవులకు నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి.

**శరీరానికి రాస్తే..**

స్నానం చేయడానికి ముందు కొద్దిగా నెయ్యిని శరీరానికి లేదా ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. పొడిబారిన చర్మం ఉన్నవారికి ఈ చిట్కా ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే కొద్దిగా నెయ్యి తీసుకుని అందులో కాస్త శనగపిండి, పాలు వేసి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంలో కళ పెరుగుతుంది. కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు, ముడతలు తొలగిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

**ముఖ సౌందర్యానికి..**

గాయాలు, పుండ్లను తగ్గించేందుకు కూడా నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట గాయాలు, పుండ్లపై కాస్త నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటాయి. అలాగే నెయ్యిని, తేనెను కలిపి మిశ్రమంగా చేసి ముఖానికి రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా నెయ్యిని ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com